

# అంతరాలు

**బాబూరావు**

*మానవ జీవితంలో ఒక క్షణానికి ఉన్న విలువ మహత్తరమైనది. అంతటి విలువ ఉన్నదని తెలుసుకొనడానికి ఒకొక్కప్పుడు వ్యవధి లభించదు. ఆ క్షణం గడిచిన తరువాత తెలుసుకొని మాత్రం ప్రయోజనం ఏమున్నది ?*

---

**వేసవి** కాలపు రాత్రి. ఆకాశం మబ్బులతో నిండి ఉంది. చిన్న చినుకులుకూడా పడుతున్నాయి. చిరు చలితో వాతావరణం చల్లగా ఉంది.

రమణమూర్తిగారికి ఎందుచేతనో హఠాత్తుగా మెలకువ వచ్చింది. గదంతా చీకటిగా ఉంది. ప్రక్కనే ఉన్న స్విచ్ నొక్కారు. వెంటనే వెలుగుతో నిండిపోయింది. టేబులు పైనున్న గడియారం పదకొండున్నర చూపిస్తూంది. అప్రయత్నంగానే రవి గదివైపు చూశారు. దీపం ఇంకా వెలుగుతూనే ఉంది. ఆయనకు ఆశ్చర్యం కలిగింది. పది దాటిన తరువాత ఎప్పుడూ రవి మేలుకుని ఉండగా చూడలేదు. నెమ్మదిగా

# గజ్జి దురద

మీ చర్మములోగల కోట్లకొలది సూక్ష్మరంధ్రములలో అనేక విధములగు క్రిమి జాలములు దాగియుండి చర్మమునకు దురద, పగుళ్ళు, కలిగించుటయేకాక గజ్జి, చర్మము రాలుట, చర్మము మంట, చీము, తామర, పొక్కు, మొటిమలు, పాదములలో దురద, తదితర లక్షణములను పుట్టించును. సాధారణ చికిత్సల ద్వారా క్రిములు నశించకుండుటచే తాత్కాలిక ఉపశాంతి మాత్రమే కలుగును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో వెంటనే క్రిములు నశించుటవలన మీ చర్మము మృదువుగాను, శుభ్రముగాను ఉండుటకు యీ మందు తోడ్పడగలదు. చర్మవ్యాధులకు కారకమైన క్రిములను నిశ్చయముగా సంహరించు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.


## అంతరాలు

లేచి రవి గదివైపు నడిచారు.

రవి పడుకునే ఉన్నాడు. అతని గుండెపై తెరిచి ఉన్న పుస్తకంలోని పేజీలు పంఖా గాలికి రెపరెపలాడుతున్నాయి. మెల్లగా పుస్తకం మూసి దాచబోయారు. అందులోనుంచి ఏదో జారి పడ్డది. దానిని చూసేసరికి తన కళ్లను తానే నమ్మలేకపోయారు. అది ఒక యువతిఫోటో. తీర్చి దిద్దిన కను ముక్కుతో చాలా అందంగా ఉంది. అయితే, ఆ అమ్మాయిని గుర్తుపట్టడానికి ఎక్కువ కష్టమనిపించలేదు. ఆమె విశ్వనాధంగారి కుమార్తె అనూరాధ. ఆయేడే స్కూల్ ఫైనల్ పాసయింది. కాలేజీ చదువుకు పంపకుండా వివాహంచేసి అత్తవారింటికి పంపాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. విశ్వనాధంగారు రైల్వేలో ఒక ఆఫీసరు. జరుగుబాటుకు ఏమీ లోటులేని కుటుంబం. ఇద్దరే సంతానం—అనూరాధ, బాబ్జీ. బాబ్జీ పదేళ్లవాడు.

పుస్తకాన్ని యథాస్థానంలో పెట్టేసి తన గదిలోకి వచ్చారు, రమణమూర్తిగారు. ఆయన ఆలోచనలు పరిపరివిధాలుగా పోతున్నాయి. రవి రాధను ప్రేమించిన సంగతి నిజం. అయితే అది ఎంతవరకు పోయిందో తనకు తెలియదు. ఇటువంటి పరిస్థితిలో తానేమి చేయాలో పాలుపోలేదు. వెంటనే వాణ్ణి లేపి నాలుగు చీవాట్లు పెట్టి అసలు విషయం కనుక్కోవాలా? లేక, తనకేమీ తెలియనట్లే ఊరుకుని, నెమ్మదిగా వాడినుంచి విషయాన్ని రాబట్టాలా? ఏదీ నిశ్చయించుకోలేకపోయారు. నిద్రపట్టలేదు. కారణం తను సరిగ్గా రవి వయస్సులోని అనుభూతులను నెమరువేసుకొంటున్నారు. ఆనాడు తనూ, విజయా, ఇద్దరి అనుబంధాలూ, అన్నీ ఒక్కొక్కటిగా అనుకోకుండానే జ్ఞాపకం రాసాగాయి.

* * *

విజయా, తనూ చిన్ననాటి స్నేహితులు. ఎంతో చనువుగా ఉండేవారు. ఆటలతో, చిలిపి పోట్లాటలతో బాల్యం గడిపి యౌవనంలో ప్రవేశించేసరికి ఆమె తనకు దూరం కాసాగింది. అది తనకు చాలా బాధకలిగించేది.

ఆవేళ తను ఆఫీసుకు పోలేదు. ఏదో పుస్తకం చదువుతూ కూర్చున్నాడు. అమ్మా, నాన్నా ఎవరో చుట్టాలింటికి వెళ్లారు. ఇంతలో 'అత్తయ్యా' అని వీధిలో పిలవడం వినిపించింది. తలుపు తెరిచేసరికి ఎదురుగా విజయ.

'ఏం విజయా? రా ఇంట్లోకి' అన్నాడు తను.

'అత్తయ్య లేరా?' అని అడిగింది.

'లేరు' అని జవాబిచ్చి, 'నీతో ఒక ముఖ్యమయిన విషయం మాట్లాడాలి. లోపలకు వస్తావా' అన్నాడు. బెదురుతూనే వచ్చికూర్చుంది. తను కూడా చెప్పవలసిన సంగతి ఎలా మొదలుపెట్టాలో తెలియక తికమక పడుతున్నాడు.

'విజ్జీ, నేనంటే నీ ఉద్దేశ్యం ఏమిటి?' అని అడిగాడు.

'ఏం?'

'ఆహా! ఏమీలేదు. చిన్నప్పటినుంచీ ఎంతో చనువుగా కలిసి మెలిసి తిరిగాం. ఇప్పుడు నువ్వు ఇలా దూరంగా ఉండడం నాకు చాలా కష్టంగా ఉంది. నువ్వెప్పుడూ నా దగ్గరే ఉంటే...' తను ఆగాడు.

ఆమె మౌనంగా కూర్చుని వింటూంది.

'బహుశా దీన్నే ప్రేమ అంటారేమో! నిజం, విజ్జీ, నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీవులేని జీవితం ఊహించడానికే భయంగా ఉంది. ఒక సంగతి చెప్పవా? నేనంటే నీకు ఇష్టమేనా?'

ఆమె ఒక్కమారు తలెత్తి తనవైపు చూసింది. కాని అందులో భావాన్ని తను గ్రహించలేకపోయాడు. ఏమీ జవాబు చెప్పకుండానే అక్కడినుంచి వెళ్లిపోయింది.

తనకు చాల కష్టమనిపించింది. ఆ రోజంతా అదే ఆలోచనలో మునిగిపోయాడు. అయితే,


# తెలుసుకొని బాగుపడండి!




దాంపత్యసుఖాలు అనుభవించుటకూడ, ఆపరేషను, మందులులేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోడానికి ప్రపంచంలోని పెద్దడాక్టర్లు కనిపెట్టిన, నవీనమైన 60 మార్గాలు "**సంతానము**" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవుసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, ప్రమాదాలు లేకుండా, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలకు రోగాలులేకుండా, పుష్టిగా ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు, అవుసరమైన చోట్ల, బొమ్మలతోసహా ఏ.ఎస్.మూర్తి, ఎం.ఏ. వారు "సంతానము" అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం. మీరు చదివితీరవలసిన పుస్తకం. వెల రూ **3.50** పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే వి.పి పోస్టు ద్వారా పంపబడును.





# పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యము గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, నీ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయమూ, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు.—1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేనయినా వున్నయెడల శాంతిచేయువిధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW) Jullundur City**

ఆవేళ సాయంత్రమే వాళ్ల తమ్ముడిచేత ఒక ఉత్తరం పంపించింది. అందులో సంగతులు తన కింకా జ్ఞాపకం ఉన్నాయి.

'పిచ్చి రమణా,

చిన్నప్పటినుంచీ కలిసి మెలిసి తిరిగాం. ఆ మాత్రం అర్థం చేసుకోలేకపోయావా? నేను నిజంగా నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వే నా భర్తకావాలని రోజూ దేముణ్ణి ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
నీ విజ్జి.'

తరువాత ఇద్దరిమధ్యా ప్రేమ వృద్ధి పొందుతూనే వచ్చింది. తమ ఇంటికి ఎదురుగా ఉన్న తోటలో కలుసుకొనేవారు. ఎన్నెన్నో బాసలు, మూగసంజ్ఞలు దొర్లిపోయాయి.

తమ ప్రేమకు చిహ్నంగా, తమకు పుట్టబోయే కొడుక్కు రవి అని పేరుపెట్టడానికి ముందుగానే నిర్ణయించుకున్నారు. కారణం— రమణ, విజయ తమ పేర్లు— రమణ, విజయలలో మొదటి అక్షరాలు రవి. ఆ పేరు తమ అనురాగానికి నిదర్శనంగా భావించుకున్నారు.

తను ఏదో ట్రెయినింగుకు మద్రాసు పోవలసి వచ్చింది. ఆరునెలలు ఉండాలి. వెళ్ళేముందు విజయను కలుసుకుని ధైర్యం చెప్పాడు. తిరిగి వచ్చిన వెంటనే తన తల్లిదండ్రులతో చెప్పి వారిని ఒప్పించి వివాహం చేసుకుంటానని నమ్మకం కలుగజేశాడు. ఆమె కూడా తనకోసం నిరీక్షిస్తూ ఉంటానని మాట ఇచ్చింది.

"నాన్నా, ఇంటర్వ్యూకు పిలుపు వచ్చింది" అని రవి తట్టుతూ లేపేసరికి మెలకువ వచ్చింది.

"ఎక్కడ? కలకత్తాదేనా" అని అడిగారు, చాలా సంతోషంగా లేస్తూ.

"అవును నాన్నా. టైము కూడా లేదు. ఇవాళే బయలుదేరాలి."

రవికి ఇరవై రెండేళ్ళు. బి.కామ్. పాసయాడు. రైల్వేలో ఏదో ఉద్యోగానికి దరఖాస్తు పెట్టాడు. ఆ మూడోనాడే సర్వీసు కమిషను ఆఫీసులో పరీక్ష.

ప్రయాణ సన్నాహంలో ఉన్నాడు. ఒకవంక ఉద్యోగం వస్తుందన్న సంతోషం ఉన్నా మరో వంక రాధను విడిచి వెళ్లాలన్న దుఃఖం. కనీసం ఒక్కమారు మాటాడడానికైనా వీలవుతుందో లేదోనన్న దిగులు. ఎలాగో వీలు చూసుకుని ఉత్తరం వ్రాసి రాధ తమ్ముడు బాబ్జీచేత పంపించాడు.

"ప్రియమైన రాధా,

ఇవాళే కలకత్తా వెళ్ళుతున్నాను. నాలుగు రోజుల్లోగానే తిరిగి వస్తాను. అప్పుడు మానాన్నగారితో చెప్పేస్తాను. నా కోరిక తప్పకుండా నెరవేరుస్తారని ధైర్యంగా ఉంది. నువ్వేమీ గాబరా పడకు.

ఇట్లు
నీ రవి."

అయితే బాబ్జీని పిలిచి, వాణ్ణి మాటల్లో



గ జ శా ల (హంపి)

ఫోటో—'ఎమ్మార్కే' (కాకినాడ—3)

దించి, ఆ ఉత్తరం చదివాకే అనూరాధకు దానిని రమణమూర్తిగారు పంపించారన్న విషయం రవికి తెలియదు.

• • •

కలకత్తా మెయిలులో సెకండు క్లాసుపెట్టె అది. అందులో రవి, మరో ఇద్దరు మాత్రమే ఉన్నారు.

"ఎంతవరకు, అబ్బాయీ, నీ ప్రయాణం" అని ఆయన అడిగారు.

"కలకత్తా" అని చెప్పాడు, ఎక్కువగా మాట్లాడే అలవాటు లేని రవి.

అయినా ఆయన ఊరుకోలేదు. నెమ్మదిగా సంభాషణలోకి దించారు. తన పేరు కామేశం అనీ, రైల్వేలో ఉద్యోగం అనీ, కలకత్తాలోనే కాపురం ఉంటున్నామనీ చెప్పారు. అయితే ఆయన మాటాడుతున్నంతసేపూ ఆమె తనవైపే చూస్తూండడం రవి గమనించాడు. ఆమెకు నలభై అయిదేళ్లు ఉంటాయి.

కామేశంగారు తను చెప్పడం పూర్తిచేసి, "నీ పేరేమిటోయ్? కలకత్తా ఏం పనిమీద వెళ్తున్నావు?" అని అడిగారు.

"నా పేరు రవి"—జవాబు. అయితే ఈ జవాబు విన్న ఆమెలో ఏదో పెద్ద సంచలనమే బయలుదేరింది.

"ఓహో! మా అబ్బాయి పేరు కూడా రవే. కలకత్తాలోనే ఉండిపోయాడు" అన్నారు కామేశంగారు.

తను ఇంటర్వ్యూకు పోతున్న సంగతి కూడా చెప్పాడు రవి.

"అయితే కలకత్తాలో ఎక్కడుంటావు? మీ చుట్టాలెవరైనా ఉన్నారా?"

"లేరండి. ఏదైనా హోటలు చూసుకోవాలి. అయినా, నే నీ ప్రాంతాలకు రావడం ఇదే మొదటిసారి" అన్నాడు.

"అలాగా? నీకేం అభ్యంతరం లేకపోతే, మా ఇంటికి రావచ్చు. నువ్వు వెళ్తున్న ఆఫీసు దగ్గరే మా ఇల్లు. మా రవి నీకు తోడుంటాడు. ఏం, ఏమంటావు విజ్జీ" అంటూ భార్యవైపు తిరిగాడు. కాని ఆమె మనసు స్థిరంగా లేదు. భర్త ఏదో ప్రశ్న అడిగాడన్న మాటే తప్ప తనేమీ వినలేదు. "ఊ" అని తలమాత్రం ఆడించింది.

రవిని చూచిన క్షణంనుంచీ ఆమెలో ఏవో జ్ఞాపకాలు మరిచిపోలేదన్నట్లుగా మేల్కొన్నాయి.

ఈ రవిలో రమణ పోలికలు కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఆనాటి సంఘటనలను తలచుకున్నకొద్దీ, ఏదో తెలియని మమతతోనూ, తీరని ఆవేదనతోనూ కొట్టుకుపోయింది ఆమె మనసు.

• • •

రమణ ట్రెయినింగుకు వెళ్ళేసరికి రవి వయస్సే. ఏనాడో తమ హృదయాలు ఏకమయాయి. అతను తిరిగి వచ్చిన తరువాత, పెద్దలను ఒప్పించి, అవసరమయితే ఎదిరించి అయినా వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

# నీ వెవరు? నే నెవరు?

## పాంచాలి

ఇంతగా దయ గలుగు వాడవు
పంత మేమిటి కాన బడవు?

నా వాకిలి లోన నిలచి
నా పేరును పెట్టి పిలచి
రా రమ్మని నన్ను పిలువ
రా లేనని చెప్ప లేను॥ ఇం॥
ఆరోజది వచ్చునంచు
ఈరోజున తలుపు తెరచి
నీ కొరకై ఎదురు చూడ
నా కొరకై నీవు రావు॥ ఇం॥
నీ వెవరో తెలియనపుడె
నా విషయం పట్టించుక
అనువయ్యిన మార్గమ్ములు
నా కొరకై యేర్పరచితి॥ ఇం॥
నీ దారది మరచిపోయి
నా దారిగ నే నడువగ
అడుగడుగున ఆటంకపు
లిడుములనుచు ఏర్పరచితి॥ ఇం॥
నన్ను నీవు మరువ వెపుడు
నిన్నేటికి మరపించితి?
ఇన్నాళ్ళుగ లోకంలో
ఉన్నందుకు ఫలమేమిటి? ఇం॥
నీ వెపుడో తలుపుతట్టి
ఈ వైనం అడిగినపుడు
నే నేమని చెప్పవలయు?
నీ వెవరూ? నే నెవరూ?
ఇంతగా దయ గలుగు వాడవు
పంత మేమిటి కాన బడవు?

## అంతరాలు

అయితే పరిస్థితులు భయంకరంగా పరిణమించసాగాయి. ఈ సంగతి తమ ఇంట్లో తెలిసింది. కులం అనే ఆయుధాన్ని ప్రయోగించి ఎన్నో చీవాట్లు పెట్టారు.

"వాళ్ల కులం ఏమిటి, మనకులం ఏమిటి? వాళ్లతో మనకు సంబంధమా? మళ్లీ వాడి పేరెత్తావంటే నే నేనూతిలోనైనా పడి చస్తాను. అప్పుడు వాణ్ణే కట్టుకుని హాయిగా ఉండు. కాని నా ప్రాణం ఉండగా ఈ పెళ్లి జరగనివ్వను" అన్నారు నాన్నగారు.

మరో నాలుగు రోజుల్లో ఎవరో యువకుణ్ణి తీసుకువచ్చి, "నా స్నేహితుని కొడుకు. కామేశ్. బి. ఎ. కలకత్తాలో ఉద్యోగం" అని పరిచయం చేశారు.

కామేశం అందమైనవాడు. చాలా సరదాగా ఉంటాడు. ఎటువంటివారినైనా తన మాటలతో ఆకర్షించుకోగలడు. తనకు అతని కళ్లలో ఏదో వెలుగు కనిపించింది. వారం రోజు లుండి వెళ్లిపోయాడు.

"ఏమమ్మా, కామేశ్‌ని చేసుకోవడం నీ కిష్టమేనా?" అని తండ్రి అడిగినప్పుడు తను నిరుత్తర అయింది. "లేదు" అని ఎందుచేతనో చెప్పలేకపోయింది. తన మౌనాన్ని అంగీకారంగానే తీసుకుని పెళ్లి సన్నాహాలు మొదలుపెట్టారు.

కామేశం అందగాడు. ఎవరినైనా సంతోషపెట్టే గుణం. కామేశ్ సామీప్యంలో రమణను మరిచిపోగలననుకుంది. కాని, ఆ సమయంలో రమణను మోసం చేస్తున్నానేమో అనే ఊహ రాలేదు.

అయితే పెళ్లయిన మరుక్షణంలోనే రమణను ఎంతగా ప్రేమించినదీ తెలుసుకుంది స్త్రీ తన జీవితంలో ఒకే ఒక్క పురుషుణ్ణి భర్తగా ప్రేమించగలదు అనే సత్యాన్ని ఆనాడు గ్రహించింది. క్షణికమైన ఆకర్షణకు లోనై కామేశాన్ని చేసుకున్నా జీవితాంతం రమణను మరిచిపోలేదు. భర్త సేవలో పాత సంగతులు మరిచిపోవాలనే ప్రయత్నిస్తూ వచ్చింది. కాని అది అసంభవమని తెలుసుకుంది.

అయితే, ఆనాటి ప్రేమకు చిహ్నంగా తన కొడుక్కు 'రవి' అని పేరు పెట్టుకుంది.

• • •

"ఏమండోయి, రండి, రండి" అంటూ ఆహ్వానించారు విశ్వనాథంగారు, అప్పుడే ఇంట్లో అడుగుపెడుతున్న రమణమూర్తి గారిని.

రవి కలకత్తా వెళ్లిన దగ్గరినుంచీ ఆయన మనసు మనసులో లేదు. పసి వయస్సులోనే తను విజయను ప్రేమించడం, ఆమె తనను కాదని మరొకర్ని వివాహం చేసుకోవడం, ఆ మాయని ప్రేమ, చెరగని స్మృతి తనను అనుక్షణం పీడించుతూ ఉండడం ఆయనకు బాగా అనుభవమే. తన రవి జీవితం అలా కాకూడదు. అనూరాధతో వాడి పెళ్లి జరిగితీరవలసిందేనని నిశ్చయించుకొన్నారు.

ఏవో కుశల ప్రశ్నలు అయిన తరువాత తను వచ్చిన కార్యంగురించి సూటిగానే చెప్పారు. అది విన్న విశ్వనాథంగారు నివ్వెరపోయారు. తేరుకుని పాలోచనగా అతని వైపు చూడసాగారు.

రమణమూర్తిగారు చెప్పుకుపోతున్నారు:

"పసి వాళ్లను వేరుచేయడమంటే నాకు చాలా కష్టమనిపిస్తుంది. మీ రాధకు కూడా మా వాడంటే ఇష్టమేనని తెలుసుకున్నాను. మా కుటుంబం సంగతి, సంప్రదాయం సంగతి

మీకు తెలియనిది కాదు. కులం అనే ఒక్క విషయం మినహాయిస్తే ఇంకెందులోనూ మే మెవరికీ తీసిపోము."

"నిజమేనండీ. పిల్లలిద్దరి మనసులూ కలి శాయి. అందుచేత కులం విషయంలో అంతగా పట్టించుకోవడం అవసరం లేదని నా ఉద్దేశ్యం. మా అమ్మాయి కూడా రవిని తప్ప మరెవ్వరినీ చేసుకోను అంటోంది. అయినా ఈ వివాహం జరిగే సూచనలేమీ కనబడలేదు" అన్నారు విశ్వనాథం గారు.

రమణమూర్తిగారు గతుక్కు మన్నారు.

"ఏం?"

"మా పినతల్లి కుమార్తె ఒకామె ఉంది. ఆమె కొడుక్కి మా అమ్మాయి నివ్వాలని చిన్నప్పటి నుంచీ అనుకుంటున్నాం. వాళ్ళు దూరంగా ఉండడం వల్ల అంతగా రాకపోకలు లేకపోయినా, ఈ సంబంధం విషయంలో వాళ్ళు చాలా పట్టుదలతో ఉన్నారు. వచ్చే నెలలో సంబంధం స్థిర పరచుకోవడానికి వస్తారు. ఆమెతో మాట్లాడి నచ్చ చెప్పడానికి ప్రయత్నిస్తాను."

"సరే" అంటూ లేచారు రమణమూర్తిగారు బరువుగా.

* * * *

రవి కలకత్తా నుంచి తిరిగి వచ్చాడు. కాని తను చెప్పదలచుకున్న సంగతి తండ్రితో చెప్పలేక పోతున్నాడు. తను లేనప్పుడు జరిగిన విషయా లేమీ రవికి తెలియవు. అనూను కలుసుకోవడానికి కూడా వీలు చిక్కలేదు.

* * * *

మధ్యాహ్నం రెండు గంటలయింది. రమణ మూర్తి గారు తన గదిలో కూర్చుని పేపరు చూస్తున్నారు. అప్పుడే వచ్చిన విశ్వనాథంగారిని సాదరంగా ఆహ్వానించి కూర్చో బెట్టారు.

"నేను మా చెల్లెలితో ఇక్కడి పరిస్థితంతా విడమరిచి చెప్పాను. కాని ఆమె ఒప్పుకోలేదు. ప్రేమా, గీమా కుదరవు; అనూ నాకోడలు అయి తీరాల్సిందేనని పట్టుదలతో ఉంది."

"అరే! అయితే, ఇప్పుడెలాగ? పోనీ, నేనే వచ్చి ఆమెను బతిమాలుకుంటాను. నా కొడుకు సుఖం కన్నా నాకు కావలసినదేముంది?" అని, విశ్వనాథంగారి ఇంటికి బయలుదేరారు రమణ మూర్తిగారు.

రమణమూర్తిగారిని వీధి గదిలో కూర్చో బెట్టి తను లోపలకు వెళ్ళారు. ఒకావిడతో, "ఆయనవచ్చారమ్మా. వాళ్ళబ్బాయికే మనఅనూని అడుగుతున్నారు. ఈ విషయంలోనే నీతో మాట లాడడానికని వచ్చారు" అన్నారు.

"హూ, వాలోనా" అంటూ ఆయన వెన కాలే, వీధిగదిలోకి వచ్చింది ఆమె.

"ఈయనేనమ్మా, విజయా, రమణమూర్తి గారు" అంటూ పరిచయం చేశారు.

ఒకరిని ఒకరు చూచుకున్నారు. అంతే! గది లోనే పెద్ద పిడుగు పడినట్టయింది! రమణ మూర్తి తల గిర్రున తిరగడం ప్రారంభించింది. నోరు పెగల లేదు.

ఆమె పరిస్థితికూడా చాలా శోచనీయంగా



రాయబారం

ఫోటో—ఈశ్వర్ చందర్ (రోహతక్)

ఉంది. పాతస్మృతులన్నీ ఒక్కసారిగా తిరగబడ్డాయి. మరి అక్కడ కూర్చోలేక చరచరా మేడపైకి వెళ్ళిపోయింది.

"వస్తాను" అని అయినా ఎవరితోనూ చెప్ప కుండా రమణమూర్తి గారు లేచి వెళ్ళిపోయారు.

* * *

ఆ రాత్రే విజయ కలకత్తా బయలుదేరింది.

"ఇంత తొందరేం వచ్చింది. చెల్లీ?"

*విజయ కళ్లనీరు తిరుగుతూంటే,* "అన్నిటినీ విశదపరచలే నన్నయ్యా. నేను వెళ్ళిపోయిన తరువాత గదిలో టేబులు మీద రాసి ఉంచిన ఉత్తరం చదువుకో" అంది.

జట్కాబండి కదిలిపోయింది.

విశ్వనాథం గారు ఆత్రుతగా గదిలోకి పోయి లేఖ విప్పారు.

"విశ్వనాథం అన్నయ్యగారికి,

అన్నయ్య నన్న ధైర్యంతో నా పాత బ్రతుకు నీ ముందు విప్పిచెప్ప గలుగుతున్నాను. జీవితంలో ఒకసారి తప్పుచేశాను. అది నన్ను ఎల్లప్పుడూ వెంటాడుతూనే ఉంది. ఈ నాడు తిరిగి వార *బ్బాయి రవికి అన్యాయం చేస్తే నా కీ జన్మకు* విష్కృతిలేదు. వివరించి రాయ నవసరం లేదు.

ఇట్లు,

నీ చెల్లెలు విజయ." ★